దేవాన్ష్ బావిశెట్టి

# <u>సమీక్ష</u>

## భారతీయ మహిళ ఇంద్ర నూయి

భారత దేశ చరిత్ర, సంస్కృతిలో మహిళల పాత్ర ఎంతో గొప్పది. అన్ని రంగాలలో మహిళలు తమ ఉనికిని చాటుతున్న ఈరోజుల లో భారతీయ మహిళల పేరు ప్రఖ్యాతలను ప్రపంచమంతా తెలిసేలా చేసిన కొద్దిమంది మహిళలలో ఇంద్ర నూయి ఒకరు.
ఈమె వ్యాపార రంగంలో రాణించి మహిళలకు ఎంతో గుర్తింపును తెచ్చారు.

ఇంద్ర నూయి పూర్తి పేరు ఇంద్ర కృష్ణమూర్తి నూయి. ఈమె 1955, అక్టోబరు 28 వ తేదిన తమిళనాడులో చెన్నై నగరంలో జన్మించారు. చిన్నతనంలో ఇంద్ర నూయి చదువుతోపాటు క్రికెట్ ఆడటం, గిటార్ వాయించడం అభిరుచితో చేసేవారు. 1974లో మద్రాసు క్రిస్టియను కళాశాల నుండి డిగ్రీ, 1976లో IIM కలకత్తా నుండి పోస్టుగ్రాడ్యుయేషను MBA డిప్లొమా పొందారు.

ఇంద్రనూయి మొదట మెట్టూరు బ్రెడ్‌సెల్,
జాన్సను అండ్ జాన్సను కంపెనీలలో పనిచేసారు.
కాని ఆమె ఇంకా వ్యాపార ప్రపంచానికి సిద్ధంగా
లేరని భావించారు. అందుకు, ఉన్నత చదువులకోసం
1978లో ఆమె, అమెరికాలో యేల్ స్కూల్ ఆఫ్
మేనేజిమెంట్లో చేరి, MPPM పూర్తి చేసారు
ఆ వెంటనే 1980లో బోస్టన్ కన్సల్టింగ్ గ్రూపులో
చేరి, తరువాత మోటారోల కంపెనీకి మారారు.
ఆమె కష్టపడి అంచెలంచెలుగా ఉన్నత
పదవులకు చేరారు.

ఇంద్ర నూయి వృత్తిలో చెప్పుకోదగినది పెప్సికో.
పెప్సికో అంటే ఇంద్ర నూయి, ఇంద్ర నూయి అంటే
పెప్సికో అన్నంతలాగా పేరు తెచ్చుకున్నారు.
ఇంద్ర నూయి, 1994లో పెప్సికోలో చేరారు.
కష్టపడుతూ, ఉన్నత పదవులలో పనిచేసి, 2006
అక్టోబర్ 1వ తేదీన పెప్సికో, చీఫ్ ఎక్సిక్యూటివ్
ఆఫీసర్‌గా పదోన్నతి పొందారు.

అప్పటి నుంచి ఆమె పెప్సికో వ్యాపారాన్ని ప్రపంచమంతటా వృద్ధి చేసారు.

ఈమె ఫోర్బ్స్ అత్యంత శక్తివంతమైన వంద మహిళలలో మొదటి పది స్థానాలలో ఏడు సార్లు వచ్చారు. 2010లో అత్యంత శక్తివంతమైన యాభై మహిళలలో మొదటి స్థానం సాధించారు. భారత ప్రభుత్వం 2007లో పద్మభూషణ్ అవార్డుకు ఎంపిక చేసింది. ఈమె వ్యాపార రంగంలో ఎన్నో అవార్డులు సాధించారు.

ఇంద్రనూయి అమెరికా పౌరసత్వం తీసుకొని ప్రస్తుతం అమెజాన్ మరియు ICC బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.

నా ఉద్దేశంలో ఈమె నిరంతరం మెరుగుపడుతూ కృషి పట్టుదలతో మంచి పేరు సంపాదించి ప్రభావశాలిగా ఎదిగారు.